

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం । 03 । ఏప్రిల్ । 2026


## పుణ్యక్షేత్రాలకు సులువు

- గద్వాల కేంద్రంగా రెండు రహదారులు
- కేంద్ర మంత్రి గడ్కరిని కోరిన ఎంపీ డికె.అరుణ



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** గద్వాల కేంద్రంగా రెండు పెద్ద రహదారులను ఇవ్వాలని పార్లమెంట్ సభ్యురాలు డికె.అరుణ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి కోరారు.ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గట్కరితో భేటీ అయిన ఎంపీ డీకే.అరుణ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రాంత అభివృద్ధికి కీలకమైన రెండు గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల మంజూరును కోరారు.ఎర్రవల్లి – గద్వాల్ – రాయచూర్ రహదారి (67 కి.మీ)కొత్తకోట – గద్వాల్ – మంత్రాలయం రహదారి (90 కి.మీ) ఈ రోడ్లు తెలంగాణ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ మిగతా.. 2లో

## ప్రతి కుటుంబానికి ఓ భరోసా

- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కుటుంబ బీమా పథకం




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** మహబూబ్ నగర్‌లోని పాత పాల మూరు, 10వ డివిజన్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను మిగతా.. 2లో



## పకడ్బందీగా ప్రగతి ఫలాలు

- పేదల చేరువలో సంక్షేమం.. ప్రగతి
- సీఎస్ రామకృష్ణ రావు

**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి:** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు.

రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న మిగతా.. 2లో

## ఆసుపత్రిలో సేవలు మెరుగు పర్చాలి

- సమయానికి వైద్యం అందించాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.



గురువారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ఆయన, ఎమర్జెన్సీ, మెడికల్, లేబర్ రూమ్, ఇన్‌పేషెంట్ వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. గడువు ముగిసిన మందులను తొలగించాలని తెలిపారు. రోజువారీ ఓపీ, నెలవారీ డెలివరీలపై ఆరా తీశారు.గర్భిణీల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని, ఆశా వర్కర్ల ద్వారా అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు. మిగతా.. 2లో

## ఆందోళన వద్దు అందరికి అక్రిడిటేషన్

- ప్రధాన పత్రికల్లోని ప్రతీ జర్నలిస్ట్‌కు అక్రిడిటేషన్ కార్డ్స్ ఇవ్వాలి
- మంత్రి కోమటిరెడ్డికి, మండలి చైర్మన్ గుత్తాకు జర్నలిస్టుల వినతి
- జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై సీయంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా :మంత్రి కోమటి రెడ్డి
- అందరికీ అక్రిడిటేషన్ వచ్చేందుకు కృషి
- చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** జిల్లా కేంద్రంతో పాటు, మున్సిపల్ కేంద్రాలలో, డెస్కలలో ప్రధాన పత్రికల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని, సీయం రేవంత్ రెడ్డితో మాట్లాడతామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రధాన పత్రికల జర్నలిస్ట్ లు మంత్రిని, శాసన మండలి చైర్మన్ని వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. జిల్లా, మున్సిపల్ మిగతా.. 2లో

# పకడ్బందీగా ప్రగతి ఫలాలు

మొదటి పేజీ తరువాయి..

భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన తమకి వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను సిఎస్ కలెక్టరు ను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్ తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని అన్నారు.

కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి,





మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.

గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని అన్నారు.

అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సిఎస్ అందజేశారు.

గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సిఎస్ కలెక్టర్ తో కలిసి పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**దుబ్బాక,అక్షిత ప్రతినిధి:**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరమని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ రాయపోల్ గ్రామానికి చెందిన అరికెల స్వామికి గురువారం 60,000 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నగారి రాజిరెడ్డి, సత్తుగారి కిష్టారెడ్డి, ఊశనగళ్ళ స్వామి, దుదుక రాములు, తుడుము నరసింహారావు, దేశమంతా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబానికి ఓ భరోసా

మొదటి పేజీ తరువాయి..

ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కుటుంబ బీమా పథకాన్ని దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్నా ఏకైక రాష్ట్రం మన తెలంగాణా రాష్ట్రమే అని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు



భరోసా కలుగుతుందని చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో భాగంగా నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పెన్షన్లు అందని అర్హులైన వారికి కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేదలకు సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో



ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. నగరంలోని పాత పాలమూరు ప్రాంత అభివృద్ధి కోసం దశలవారీగా పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను తమ కార్పొరేటర్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డివిజన్‌లోని మహిళలకు ఆయన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నగర మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్, పదవ డివిజన్ కార్పొరేటర్ రమేష్ బాబు, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ రామాంజ నేయులు రెడ్డి, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు.. అందరికి అక్రిడిటేషన్

మొదటి పేజీ తరువాయి..

కేంద్రాల్లో పనిచేసే ప్రధాన పత్రికల రిపోర్టర్లకు,, డెస్క్ జర్నలిస్టులకు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి రిపోర్టర్లకి కొత్త జీవోతో అక్రిడిటేషన్ల రాని పరిస్థితిని ఈ సందర్భంగా మంత్రి, చైర్మన్ కి వెర్బరుగా వివరించారు.



గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈసారి కూడా ప్రధాన పత్రికల్లో పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కి అక్రిడిటేషన్ కార్డ్స్ ఇవ్వలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎవరూ ఆందోళన చెందవద్దని సీయం, ఐఅండ్ పీఆర్ కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిస్కారానికి కృషి చేస్తానన్నారు. సంభంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కమిషనర్ తోనూ దీనిపై చర్చించి అక్రిడిటేషన్స్ సమస్య పరిస్కారం కోసం కృషి చేస్తానని మండలి చైర్మన్ గుత్తా సుఖేందరు రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల బ్యూరో ఇంచార్జిలు మర్రి మహేందర్ రెడ్డి, చింతకింద గణేశ్, చల్లా సాంబశివారెడ్డి, ఎడిషన్ ఇంచార్జిలు కల్యాణ నాగేశ్వరరావు, బొడ్డు జనార్దన్ రెడ్డి, సీనియర్ రిపోర్టర్లు పులి మామిడి మహేందర్ రెడ్డి, మీసాల శ్రీనివాస్, గుండాల యాదగిరి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, పోగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో సేవలు మెరుగు పర్చాలి

మొదటి పేజీ తరువాయి..

ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, చెత్త తొలగించి మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. మనోహర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ చిన్న నాయక్,




ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్వేత ప్రియాంక, సివిల్ సర్జన్ డాక్టర్ వీరన్న, డాక్టర్ మాధవ్, డాక్టర్ అశ్విన్, గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారా యణ, ఉపసర్పంచ్ మోటి రమేష్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు సులువు

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రాలను కలుపుతాయి పర్యాటకం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తాయి. బీచుపల్లి & మంత్రాలయం వంటి పుణ్యక్షేత్రాలకు సులభ ప్రయాణం. 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి కూడా మద్దతు తెలిపారు. ఇరిగేషన్ పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంత లో ఈ రెండు గ్రీన్ ఫీల్డ్ రహదా రులు ఎంతో అవసరమని డికె.అరుణ కేంద్ర మంత్రికి తెలియజేస్తూ వెంటనే వాటికి ఆమోదం ఇవ్వాలని వినతిప త్రాన్ని అందజేశారు.




## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న

- వరంగల్ కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక సమానత్వానికి, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిబిసిడిఓ పుష్పలత, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ప్రభుత్వం, ప్రజా పాలన ఉద్దేశ్యం

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు హాజరైన రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, వర్ధన్నపేట



శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ద్వారా ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి తమ సమస్యలు విని పరిష్కారం చేసేందుకు అధికారులు ప్రజాప్రతి నిధులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు మంత్రి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలంపూర్ ఆలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్

**అలంపూర్,అక్షిత న్యూస్:** అలంపూర్ ఆలయాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తి, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను



కలెక్టర్ కు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అలంపూర్ దేవాలయాల విశిష్టతను కలెక్టర్ కు తెలియజేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెద్ద ఎత్తున పెంచి పచ్చ దనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అలంపూర్ మండల ప్రత్యేక అధికారి విమల, తహసిల్దారు ప్రభాకర్, ఎంపీడీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం

### ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఘనంగా గ్రామ సభ

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండలం మర్రికుంట తండ గ్రామ పంచాయతీ లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు రోజా లక్ష్మణ్ నాయక్, గ్రామ కార్యదర్శి ఇర్ఫాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక అంటే ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నని తెలిపారు. సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కుటుంబ బీమా పథకాన్ని దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణా రాష్ట్రమే అని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కలుగుతుందని చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో భాగంగా నాణ్యమైన విద్య అందించేందుకు మన మండలం లో తొండ గ్రామ పరిధిలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మన శాసనసభ్యులు మందుల సామెలు ఆధ్వర్యంలో మంజూరు అయినందుకు , భవన నిర్మాణం పనులు మొదలవడం చాలా సంతోషం అని అన్నారు. పెన్షన్లు అందని అర్హులైన వారికి కూడా త్వరలో ప్రజా పాలన ప్రభుత్వం ద్వారా మంజూరు అయితది అని తెలిపారు. పేదలకు



సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. తిరుమలగిరి మండల ప్రాంత అభివృద్ధి కోసం శాసనసభ్యులు మందుల సామెలు కృషి చేస్తున్నారు అని అన్నారు.

ప్రజలు తమ సమస్యలను తమ వార్డు మెంబర్ గాని నేరుగా మాకు తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని అని అన్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమం, ప్రతి వీధికి అభివృద్ధి లక్ష్యంగా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, వార్డు మెంబర్లు జైపాల్ నాయక్, దివ్య దేవా నాయక్, సునీత యాకూబ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ దేవా నాయక్, గ్రామ పెద్దలు రంధన్, సోమని, మంగు నాయక్, శ్రీనివాస్,దేవా నాయక్,హరీష్, శ్రీను, సురేందర్,టీకం, ఆరోగ్య శాఖ ఆఫిసర్, ఆశ వర్కర్లు తార, అంగన్వాడీ టీచర్ బుజ్జి, కిషన్ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత నాయకులు, మహిళలు,మహిళ సంఘం ల సభ్యులు బాజు, గ్రామ సిబ్బందులు లాలు, నిమ్మ , రక్షణ సిబ్బందులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో లేబర్ కోడ్ ప్రతుల దహనం

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి-రంగారెడ్డి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి వద్ద తెలంగాణ మెడికల్ ఔట్‌సోర్సింగ్ అండ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్ల ప్రతులను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షులు సయెద్ ఇర్ఫాన్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎం.ఏ. రెహమాన్ మాట్లా




దుతూ, కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని, లాభాల కోసమే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి ప్రయత్నించడం అన్యాయమని ఆయన విమర్శించారు. ఈ కోడ్ల వల్ల కార్మికులు తమ ప్రాథమిక హక్కులను కోల్పోయి, ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు, యజమానుల ఆధీనంలో బానిసలుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యానికి ముందే పోరాటాల ద్వారా సాధించుకున్న పని గంటల పరిమితిని పక్కనబెట్టి, 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలనే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అలాగే, సమ్మె హక్కును పరిమితం చేయడం, కనీస వేతనాల పేరుతో కార్మికులకు తగిన పారితోషికం ఇవ్వకుండా చట్టాలు రూపొందించడం సరైన విధానం కాదని అన్నారు. ఈ చట్టాలు పేదలను మరింత పేదరికంలోకి నెట్టి వేస్తాయని, ప్రజాస్వామ్య హక్కులను కాల రాయడమేనని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను కార్పొరేషన్ ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించడంతో పాటు, కార్మికులకు నష్టదాయకంగా మారే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. లేకపోతే, కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సయెద్ ఇర్ఫాన్, ప్రవీణ్ కుమార్, చల్లా వాసు, భానుచందర్, ఫహీం, చంద్రశేఖర్, షకీల్ జాన్, లైఖా, పాషా, హాజీ, అంజి నగేష్, సీను తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం - విజ్ఞానవారధి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం

**గద్వాల, అక్షిత న్యూస్:** విద్యార్థులు తమ వేసవి సెలవులను కేవలం ఆటపాటలకే పరిమితం చేయకుండా, సరికొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు వందేమాతరం ఫౌండేషన్ మరియు విజ్ఞానవారధి ఫౌండేషన్లు అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. గద్వాలలోని సరస్వతి టాలెంట్ హైస్కూల్ వేదికగా ఏప్రిల్ 25 నుండి మే 25 వరకు ఒక నెల రోజుల పాటు రెసిడెన్షియల్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించబడుతుంది.

**శిక్షణలో నేర్పించే అంశాలు:**

ఈ శిబిరంలో 4వ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు భాష, విజ్ఞానం మరియు శారీరక దృఢత్వంపై ప్రత్యేక దృష్టి సారిస్తారు:

**లాంగ్వేజ్, లాజిక్, లైఫ్ స్కిల్స్:** గణితం, ఇంగ్లీష్, మరియు తెలుగు భాషల్లో పట్టు సాధించేలా ప్రత్యేక బోధన. కళలు & సంస్కృతి: క్లాసికల్ మరియు వెస్ట్రన్ డాన్స్, కోలాటం, డప్పు శిక్షణ.

**ఆత్మరక్షణ & ఆరోగ్యం:** యోగా మరియు కరాటే,ఆటలు నేర్పించబడతాయి.

భారతీయ సంస్కృతిని ప్రతిబింబిస్తూ, తల్లిదండ్రుల పట్ల గౌరవాన్ని పెంపొందించేందుకు విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు 'పాదపూజ' కార్యక్రమం నిర్వహించడం ఈ శిబిరం యొక్క ప్రత్యేకత

శిక్షణా కాలం పూర్తయ్యాక విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి 'మెగా బాలసభ' నిర్వహిస్తారు. .రిజిస్ట్రేషన్ వివరాలు: ఈ శిబిరంలో చేరాలనుకునే విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు వెంటనే తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు. పరిమిత సీట్లు మాత్రమే ఉన్నందున ఆసక్తి గల వారు త్వరపడాలి.

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్:

జహీర్ : 7793975904

మురళీధర్ : 9441373709

# అసువులు బాసిన అమరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

## సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్



**ఆలేరు/ అక్షిత న్యూస్:** దోపిడీ, పీడనలు, అసమానతలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కోసం పోరాడి అమరులైన అన్నలు, అక్కలకు నిండుగా విప్లవ జోహార్లు అర్పించడమంటే వారి విప్లవ ఆశయ సాధనకు బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించడమేనని, వారి పోరాట త్యాగాలను, విప్లవ మార్గాన్ని సజీవంగా నిలపడమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్దన్ అన్నారు. గురువారం రోజున ఆలేరు మండలం కొల్లూరు లో కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న 19వ వర్ధంతి సభను పురస్కరించుకొని ఆయన స్మారక స్తూపం వద్ద ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్ష పతి పూలమాలలు వేయగా, ఇరుగదిండ్ల రాములు స్మారక స్తూపం వద్ద, ఇరుగదిండ్ల వెంకటేష్ లు బస్టాండ్ సెంటర్ లో పార్టీ దిమ్మెలపై ఎర్రజెండాలను ఎగురవేశారు. కామ్రేడ్ ఇరుగదిండ్ల భిక్షమన్న సహచరి ఎల్లమ్మ, కుటుంబ సభ్యులు ఉపేంద్ర, హేమలతతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. అనంతరం జరిగిన వర్ధంతి సభ లో జనార్దన్ మాట్లాడుతూ, కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న సీపీఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు కూలీ సంఘం కార్యకలాపాలలో దృఢంగా, గుండె నిబ్బరంతో పార్టీ జెండాను భుజాన వేసుకొని విప్లవోద్యమ నిర్మాణంలో తన క్రియాశీలతను పోషించాడని, శత్రుమూకల కల పట్ల జాగరూకతతో ఉంటూ, ప్రజా కంఠకులను ప్రజల నుండి వేరు చేయడానికి ధైర్యంగా నిలబడ్డాడని, అందుకు కామ్రేడ్ ఇరగ దిండ్ల బిక్షమన్న గుండె ధైర్యాన్ని చూసి గుండెకాయల బిక్షపతి అని ప్రజలు పిలుచుకున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బి జె పి మోడీ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి, పిడికెడు మంది బడా కార్పొరేట్ శక్తులకు, సామ్రాజ్యవాదుల సంపదను పెంచడానికి దేశ సంపద సర్వం అప్పజెప్పుతున్నదని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ముఖ్యమైనవి అమలు చేయకుండా కుంటుతూ, గెంటుతూ పాలనను కొనసాగిస్తున్న స్థితి ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య, పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, నాయకులు బర్మ బాబు, చిర బోయిన కొమురయ్య, గద్దం మంకయ్య, తమ్మడి అంజయ్య, వంగాల మధుసూదన్ రెడ్డి, యెలగందుల సిద్దులు, గాజుల వెంకటేష్, యెర్రంబెల్లి ఐలయ్య, కల్లెపు చంద్రయ్య, దార యాదగిరి, సుంచు రాములు, కడకంచి సత్తయ్య, నల్ల నర్సింగరావు, కొత్తపేట వీరమల్లు, కడకంచి రమేష్, నమిలే స్వామి, కడకంచి అంజయ్య, ఊరడి రామ చంద్రు, ఒరుగంటి మైసయ్య, కడకంచి మధు, వడ్డేపల్లి భూపాల్, ఇరుగదిండ్ల అభి తదితరులు పాల్గొన్నారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఘన నివాళులు

**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి



గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా గురువారం ఆసిఫాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యాం నాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కామ్రే అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన మహా యోధుడని, ఆయన చూపిన ధైర్యసాహసాలు, త్యాగం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సమాజంలో సమా నత్వం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.ప్రస్తుత తరంలో యువత ఆయన చరిత్రను తెలుసుకొని, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి అడ్లూరి

## గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల అక్షితబ్యూరో:** ధర్మపురి పట్టణ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ధర్మపురి పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు మరణించగా మృతుల కుటుంబాలను గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ముగ్గురు యువకుల కుటుంబాలను మంత్రి పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆదుకుంటామని మంత్రి తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులకు సూచించారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి లక్ష్మణ్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ తో పాటు ధర్మపురికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.







# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక గ్రామసభ

## -రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రాణాళిక గ్రామసభ కార్యక్రమాలలో భాగంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య భూంపల్లి మరియు అక్బర్ పేట గ్రామాలలోని గ్రామ సభలో పాల్గొన్నారు. ముందు తెలంగాణ రాష్ట్రీయ గీతం జయ జయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఈ కార్యక్రమాలలో చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ మొదటగా సీఎం సందేశం గురించి,అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,రైతు భరోసా,200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల,మరియు ఇతర పథకాల గురించి గ్రామ సర్పంచ్ మరియు ప్రత్యేక అధికారుల చే వివరింప బడుతుంది అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై గ్రామ సభల్లో ప్రజల ఫీడ్ బ్యాక్ను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రత్యేక అధికారు లు, గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# పులిగిల్లలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండలంలో పులిగిల్ల గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం రోజున హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆలయంలో అర్చకులు దీపక్ ఆచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమాలలో



భాగంగా గణపతి పూజ, నవగ్రహారాధన, ఆంజనేయ స్వామి హోమం, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయంతి కార్యక్రమానికి గ్రామ వాస్తవ్యులు కోలన్ లక్ష్మారెడ్డి దంపతులు కుమారులు కర్ణాకర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయ ప్రాంగణ మండపంలో యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వ హించారు. స్వామి వారి ఆలయంలో మూల విరాట్ శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్ర మంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి, బద్దం రవీందర్ రెడ్డి, (ఉప్పల్) పడమటి నరసింహారెడ్డి కోలన్ సత్తిరెడ్డి, వరకంతం వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైక్ దొంగల అరెస్ట్

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణంలో గత 15 రోజుల నుండి ఐదు బైకులు దొంగతనాలకు పాల్పడిన మండలి పవన్ కళ్యాణ్, అంపోల సాయి కృష్ణ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారువారి వద్ద 5 బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీటి మొత్తం విలువ సుమారు రెండు



లక్షల రూపాయలు ఉంటుందన్నారు. దొంగలను పట్టుకొని బైక్ లను రికవరీ చేసిన క్రైమ్ కానిస్టేబుల్ జి.జీవన్, ఎన్.చంద్రశేఖర్, పి రాజిరెడ్డిలను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.




## వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం..

### మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి...

**జగిత్యాల,అక్షితబ్యూరో:** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 2026 ఏప్రిల్ 02, గురువారం రోజున 43వ వార్డులో నిర్వహించిన వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమీంద్ల వాణి శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వాణి మాట్లాడుతూ, వార్డు సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి, వార్డు స్థాయి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ఇవి ముఖ్య వేదికగా

నిలుస్తున్నాయని తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, చేయూత పింఛన్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని చైర్‌పర్సన్ తెలియజేశారు. సంబంధిత శాఖల ద్వారా ప్రభుత్వ ప్రధాన పథకాలు మరియు సాధనలపై వివరాలు తెలియజేయబడినవి. అదేవిధంగా, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి పేర్లను చదివి వినిపించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా వార్డు స్థాయి సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ హెచ్.ఎం. స్పందన, మున్సిపల్ అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో ఘనంగా వీర హనుమాన్ విజయ యాత్ర

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి ఉత్సవ కమిటీ, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర పేరుతో భారీ బైక్ ర్యాలీ సంగారెడ్డి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని భవాని మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బైక్ ర్యాలీని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్‌పాండే, మందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయకుమార్‌లు జెండా ఊపి ప్రారంభించారు. వేలాదిమంది యువకులు కాషాయ జెండాలు పట్టుకొని ద్విచక్ర వాహనాలపై జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో సంగారెడ్డి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహంగా ఊరేగింపును కొనసాగించారు. ర్యాలీ మెయిన్ రోడ్, బైపాస్ రోడ్డుపై శోభాయాత్రగా సాగింది. ఈ సందర్భంగా శ్రీ వైకుంఠపురం ఆలయంలో



శ్రీ వీర హనుమాన్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లారు. కార్యక్రమం ముగింపులో శ్రీ వైకుంఠపురం ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు దేశ్‌పాండే, మందుల నాగరాజు, కసిని వాసు, దోమల విజయకుమార్, ద్వారకా రవి, సాహితీ రాము, రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ రెడ్డి, రవిశంకర్, వెంకట్ రెడ్డి, నరేన్ దేశ్‌పాండే, తొంట సునీల్, ప్రవీణ్ తదితరులతో పాటు బజరంగ్ దళ్ నాయకులు లక్ష్మణ్, సృజన్, వెంకట్, భవాని ప్రసాద్, ప్రణయ్, అభిలాష్, విష్ణు, సాయి, వేలాది మంది యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన

### - జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత, నేర నియంత్రణ మరియు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో నేరాల నివారణకు సీసీ కెమెరాల ఏర్పాటు కీలకమని పేర్కొంటూ, గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

అదేవిధంగా "అరైవ్ అలైవ్" కార్యక్రమం భాగంగా రోడ్డు భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, రేస్ డ్రైవింగ్, ఓవర్ లోడ్, రాంగ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలను నివారించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్) ప్రమాదకరమని హెచ్చరిస్తూ, డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత మాదకద్రవ్యాలు మరియు మద్యపానం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీడీ నరసింహ, స్థానిక ఎంఆర్వో కిష్టయ్య నాయక్, హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, డిప్యూటీ ఎంఆర్వో వెంకటేశ్వర్లు, హన్వాడ గ్రామ సర్పంచ్ సుధాకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, , గ్రామ కార్యదర్శి, పాలక వర్గ సభ్యులు మరియు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలిచిన రామాలయం యువత

### మానవత్వాన్ని చాటిన రక్తదానం



**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** రామకృష్ణాపూర్ సిహెచ్‌పిలో సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న మాసు తిరుపతి తల్లి లక్ష్మి ఇటీవల ఇంట్లో జారి పడడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అత్యవసర శస్త్రచికిత్స కోసం రెండు యూనిట్ల ఏ పాజిటివ్ రక్తం అవసరమని తెలిపారు.

ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు రక్తదాతల కోసం ప్రయత్నిస్తుండగా, సమాచారం రామాలయం ప్రాంతానికి చెందిన షారున్ రాజుకు చేరింది. ఆయన వెంటనే రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ప్రధాన కార్యదర్శి దండు సదానందంకు తెలియజేశారు.సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన దండు సదానందం, తనతో పాటు మందమర్రికి చెందిన కే. తిరుపతి మిత్రుడితో కలిసి గురువారం ఆసుపత్రికి చేరుకొని రెండు యూనిట్ల ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. దీంతో చికిత్స పొందుతున్న లక్ష్మికి అవసరమైన రక్తం సమయానికి అందింది.ఈ సేవా కార్యక్రమంతో వారు మానవత్వాన్ని చాటుకోవడంతో పాటు, ఒక కుటుంబానికి పెద్ద ఉపశమనం కలిగించారు. రక్తదానం చేసిన వారికి లక్ష్మి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దండు సదానందం మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ఎవరికైనా రక్తం అవసరమైతే తమ మొబైల్ నంబర్ 9133930348కు సంప్రదించాలని కోరారు.


# హనుమంతుని జీవితం సమస్త మానవాళికి ఆదర్శప్రాయం

### - ఏసిపి లక్ష్మీనారాయణ

### చౌడమ్మగుట్టలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** హనుమంతుని జీవితం సమస్త మానవాళికి, ముఖ్యంగా నేటి యువతకు అత్యంత ఆదర్శప్రాయం అని షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో



జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హను మంతుడు భక్తి, శక్తి, యుక్తి, మరియు నిశ్చలమైన సేవాభావానికి నిలువెత్తు రూపం అని, రామాయణంలో ఆయన పాత్ర, నిస్వార్థంతో కూడిన కార్యాచరణ, సవాళ్లను అధిగమించే విధానం ఎంతో స్ఫూర్తి దాయకం అని అన్నారు. హనుమంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ



ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ఆకు పూజ మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతులు వారి కుమారులు రామకృష్ణ, శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి కుటుంబ సభ్యులను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**జగిత్యాల రూరల్ మండలం పొలాస జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**జగిత్యాల అక్షితబ్యూరో:** పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.

పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షలు నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

ఈ పరిశీలనలో డి ఈ ఓ కె. రాము , తహసీల్దార్ వరంధన్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా గురువారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.

# గ్రామ అభివృద్ధి ప్రధాన ధ్యేయం

**ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక**




**త్రిపురారం, అక్షిత న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ వద్ద గురువారం నిర్వహించిన ప్రజా పాలన(గ్రామ సభ ), త్రిపురారం సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో త్రిపురారం ఎంపీడీవో విజయకుమారి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా ప్రణాళిక అంటే ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 99 రోజుల . రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కుటుంబ బీమా పథకాన్ని దేశంలోనే తొలిసారిగా అమలు చేస్తున్నా ఏకైక రాష్ట్రం మన తెలంగాణా రాష్ట్రమే అని ఆయన చెప్పారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కలుగుతుందని చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.


పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి కోడిరెక్క రాజేంద్ర కుమార్, ఎస్ ఐ నరేష్,వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధైర్యానికి ప్రతీక హనుమంతుడు

**ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**షాద్ నగర్ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** హనుమాన్ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని వివేకానంద కాలనీ, శ్రీనివాస కాలనీ, పరిగి రోడ్డులో గల హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



మాట్లాడుతూ హనుమంతుడు శ్రీరామునికి గొప్పభక్తుడని,నమ్మకం బలం, ధైర్యానికి ప్రతీకని ఈ పండుగ మనకు భక్తి, వినయం, సేవాభావం నేర్పుతుందని అన్నారు. మనందరం కలిపి జరుపుకునే గొప్ప హిందూ పండుగని అన్నారు.ఈ వేడుకలలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు అనితా రఘునాథ్ యాదవ్,బిఎస్ సుధీర్,పిల్లి శారద శేఖర్, మహదేవ్పూర్ సర్పంచ్ అనుషారవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య,వెంకట్రాంరెడ్డి,ఆకుల ప్రదీప్,నాయకులు అల్లాడ శేఖర్,శివ చారి,బిక్షపతి తదితరులు పాల్గొన్నారు..



# మల్లపురాజుపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

హనుమాన్ జయంతి సందర్భంగా నాంపల్లి మండల పరిధిలోని మల్లపురాజుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో హిందూవాహిని ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలో ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి మూల విరాట్‌కి పంచామృతాభిషేకం చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహనికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ద ప్రసాదాలు పంపిణి చేశారు. డీజే బాక్సులతో హనుమాన్ శ్రీరాముని భక్తి పాటలతో మల్లపురాజుపల్లి పుర విధులలో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# స్విమ్మింగ్ పూల్‌లో తల్లి,కుమార్తెల అనుమానస్పద మృతి

**తీవ్రంగా పరిగణించిన వరంగల్ సిపి**

**వరంగల్, అక్షిత బ్యూరో:** ఐనవోలు మండలం పున్నేలులో తల్లి, ఇద్దరు కుమార్తెలు స్విమ్మింగ్ పూల్‌లో అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనను సీపీ సన్‌ప్రీత్ సింగ్ తీవ్రంగా పరిగణించారు. ఆయన ఘటనా స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి కేసు దర్యాప్తు పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మరణాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని అధికారులను సిపి ఆదేశించారు.

# పోలీస్ జిమ్ సెంటర్‌ను సందర్శించిన సీపీ

**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పోలీస్ జిమ్ సెంటర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ



సందర్భంగా జిమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వ్యాయమ సామగ్రిని పరిశీలించారు. అలాగే పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకై ఏర్పాటు చేయాల్సిన జిమ్ సామగ్రిపై పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించారు. పోలీస్ కమిషనర్ వెంట అదనపు డీసీపీతో పాటు ఏసీపీ,ఆర్.ఐలు పాల్గొన్నారు.

# హాస్పిటల్‌ను ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్

**జడ్చర్ల, అక్షిత న్యూస్:** జడ్చర్ల కేంద్రంలోని కల్వకుర్తి రోడ్ దగ్గర్లో నూతనంగా నిర్మించిన సప్తశ్రీ హాస్పిటల్ ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి నిర్మాణ శైలిని, అందులోని అత్యాధునిక సదుపాయాలను ప్రత్యేకంగా అభినందించారు. విశాలమైన ప్రాంగణం, సుందరమైన భవన నిర్మాణం, రోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆధునిక వైద్య పరికరాలు, అనుభ



వజ్ఞులైన వైద్యులు, మరియు అంకితభావంతో పనిచేసే నర్సులు మరియు ఇతర సిబ్బంది ఈ ఆసుపత్రికి గొప్ప బలం అని ప్రశంసించారు. సేవా దృక్పథంతో ప్రజలకు, ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్నత వైద్య సేవలందించాలని హాస్పిటల్ యాజమాన్యానికి సూచించారు. రోగుల అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని, మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య రంగంలో నాణ్యతను మరియు పారదర్శకతను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.



# పేదల సొంతింటి కల సాకారం

## షాద్‌నగర్‌లో ఘనంగా ఇందిరమ్మ గృహ ప్రవేశం

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీ 26వ వార్డులో భీమమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.


ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ హాజరై లబ్ధిదారులతో ఆనందాన్ని పంచుకున్నారు. ఎమ్మెల్యే శంకర్ రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించగా, అనంతరం భీమమ్మ కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందజేసి ఆశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల తప్పక నెరవేరుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు అందేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొస్తున్నాయని తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు బచ్చలి నరేష్, కొప్పునూరి ప్రవీణ్, మురళీమోహన్, అప్పి రాజు నాయక్, జ్రుమద్ ఖాన్, ప్రదీప్, బొట్టు రాజు, మంజుల, నాగేష్, లక్ష్మి, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిలోను కాకుండా విద్యార్థులు పది పరీక్షలు రాయాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో/ అక్షిత న్యూస్:** పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, యం పి డి ఓ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల అమలు

## - దొరేపల్లి గ్రామ సభలో కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నారాయణ పేట, అక్షిత ప్రతినిధి:**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధి చేకూరుస్తామని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు.



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని మద్దూరు మండలం దొరేపల్లి గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన గ్రామసభ కు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం వినిపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... చిన్న పిల్లాడి నుంచి వృద్ధుల వరకు ప్రభుత్వం అన్ని సేవలను అందిస్తోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం విషయాన్ని వస్తే.. గతంతో పోలిస్తే మహిళలు ప్రయాణాలు పెరిగాయని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు 6 వేల చొప్పున ఇస్తోంద న్నారు. భూభారతి పోర్టల్‌తో భూ వివాదాలు తగ్గుతున్నాయన్నారు. జిల్లాలో ఒక్కటే రెవెన్యూ డివిజన్ ఉందని, రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్థామన్నారు. అలాగే మద్దూరు మండలం కడ కింద ఉందని, ఈ మండలంలోని ప్రతీ గ్రామానికి రెండు హైమాస్ట్ లైట్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఏప్రిల్ నుంచి మళ్ళీ కొత్త ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. 18 సంవత్సరాలు దాటిన మహిళలందరూ సంఘాల్లో చేరాలని, అలాగే 15 నుంచి18 సంవత్సరాల వయసు కలిగిన బాలికలు కూడా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళలకు 2 నెలలకు ఒకసారి వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘంలోని మహిళలకు ఇన్సూరెన్స్ కూడా ఉంటుందని, ఏదైనా అనుకోని సంఘటన, లేదా ఆకస్మిక మరణం పొందిన మహిళకు 10 లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరి అని, కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు ఆధార్ తోనే ముడిపడి ఉన్నాయన్నారు. త్వరలో ప్రారంభమయ్యే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ కు ఆధార్ అవసరం అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున పథకాలతో పాటు మరో రెండు పథకాలను ప్రారంభించనుందని కలెక్టర్ వెల్లడించారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్పూర్తితో గ్రామ, వార్డు సభలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు గ్రామ సభలో తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డిపివో సుధాకర్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, ఎంపీడీవో, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.





# స్వంత ఇంటి కల ఫలించిన వేళ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామపంచాయతీ నందు నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో

శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ లు లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బిఎల్ఆర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా చింతపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ

ప్రతీ గ్రామంలో నిరుపేదల సొంత ఇంటి కలలు నెరవేరుస్తూ కుటుంబాలలో ఆనందాలు చూస్తుంటే ప్రజా ప్రభుత్వంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుతూనే నిరుపేదల సంక్షేమం కోసం సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ళు లాంటి అనేక వినూత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారన్నారు.

ప్రజా ప్రభుత్వానికి పేద ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అనునిత్యం మీకు అండగా ఉంటామన్నారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ శంకర్ నాయక్, వార్డ్ మెంబర్స్, కాంగ్రెస్ నాయకులు బసవయ్య గౌడ్, శంకర్ నాయక్, నాయకులు, మాజీ సర్పంచు డి. ప్రభాకర్ రెడ్డి, ఎంపీడిఓ ఎం. శేషగిరిశర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజాపాలన వార్డ్ సభలపై అధికారుల నిర్లక్ష్యం

**- పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.సలీం**




**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని 7 మరియు 8 వవార్డ్లతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం భాగంగా పట్టణంలో వార్డ్ సభలను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు నారాయణపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి. సలీం గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం ఉదయం నిర్వహించాల్సిన వార్డ్ సభల గురించి ప్రజలకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహించడం వల్ల ప్రజలు సభలకు దూరమయ్యారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని అధికారులే ఉద్దేశపూర్వకంగా భ్రష్టుపట్టించడం అత్యంత ఖండనీయమని ఆయన పేర్కొన్నారు.

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని అనేక వార్డ్లలో ఇదే పరిస్థితి కొనసాగుతుండటం బాధాకరమని,కొన్ని వార్డ్ లలో నిర్వహించిన వార్డ్ సభలో తాగునీరు లాంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదని,సరైన టెంట్లు, కుర్చీలు కూడా వేయలేదన్నారు. నారాయణపేట మున్సిపాలిటీలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీ లకు చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండడం వల్ల అలాంటి వారికి మున్సిపల్ కమిషనర్ వార్డ్ సభలకు వార్డ్ ఇంచార్జి అధికారులుగా నియమించడం తో వారు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా పని చేస్తున్నారని ఆయన అభిప్రాయపడ్డారు.

కాబట్టి,ఈ నిర్లక్ష్యానికి బాధ్యులైన అధికారులపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని,అవసరమైతే సస్పెండ్లేదా ఉద్యోగాల నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

# కైసర్ నగర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**గాజులరామరం / అక్షిత ప్రతినిధి:** కైసర్ నగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. గురువారం 125 గాజుల రామారం



డివిజన్ పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం మాట్లాడుతూ, అభయాంజనేయ స్వామి భక్తుల కోరికలను నెరవేర్చే దైవమని, కష్టకాలంలో భక్తులకు అండగా నిలిచే పరమ పవిత్ర శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. స్వామివారి కృపా కటాక్షాలు భక్తులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వేడుకల సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రత్యేక అలంకరణలు, పూజలు, హారతులు భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దర్శనం పొందారు.

ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# విశ్వశాంతిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఏసుక్రీస్తు త్యాగాన్ని గుర్తు చేసుకునే దినం గుడ్ ఫ్రైడే. ప్రేమ, సహనం, క్షమాగుణంతో పాటు కష్టకాలంలో ధైర్యంగా ఉండాలని "గుడ్ ఫ్రైడే" తెలియజేస్తుందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. విశ్వశాంతి లో గురువారం ముందస్తు " గుడ్ ఫ్రైడే" వేడుకలు నిర్వహించారు.







"గుడ్ ఫ్రైడే " ప్రత్యేకత గురించి విద్యార్థులకు అవగాహన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు విద్యార్థులకు గుడ్ ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యేసుక్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ఆయన బోధించిన ప్రేమ, క్షమ, దయ వంటి విలువలు ప్రతి విద్యార్థి జీవితంలో ఉండాలని సూచించారు. "గుడ్ ఫ్రైడే మనకు కష్టాల్లో కూడా ధైర్యంగా ఉండటం, ఇతరులను క్షమించడం, సహాయం చేయడం వంటి గొప్ప గుణాలను నేర్పుతుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలో విద్యార్థులు గుడ్ ఫ్రైడే పై ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి, తమ ఆలోచనలను పంచుకున్నారు.

ప్రేమ, శాంతి, కరుణ మార్గంలో నడవాలని ప్రేరేపించారు. కార్యక్రమంలో యాజమాన్యం నరుకుళ్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై
# నిషేదాజ్ఞులు కొనసాగింపు

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 30 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించింది. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉంది. ఐపిసి 188. హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# పథకాలు అర్హులకు చేరాలి

**- ఎంపీడీఓ రాములు**

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ఎ.రాములు పిలుపు నిచ్చారు. అర్హులకు పథకాలు చేరేలా చూడటం అధికారుల ప్రధాన బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తేనే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రామన్నపేట గ్రామపంచా



యతీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాభి వృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతతో పాటు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారుఅనంతరం ఎంపీడీఓ రాములు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాపన్న సేవలను స్మరించుకు న్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిక సత్యనారాయణ, ఉప సర్పంచ్ మోటర్ రమేష్, విద్యుత్ ఏఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే- ప్రజా పాలన లక్ష్యం

### నందికొండ మున్సిపాలిటీలో ప్రజా పాలన -పథకాలపై అవగాహన సదస్సులు

### స్థానిక సమస్యలపై గళం విప్పిన ప్రజలు







**నాగార్జునసాగర్ -అక్షిత ప్రతినిధి:**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపాలిటీ వార్డుల ప్రజలు తమ ప్రాంతాలలో నెలకొన్న పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్ల దృష్టికి తీసుకువెళ్లారు. నందికొండ మున్సిపాలిటీ వాసుల ప్రధాన సమస్య అయిన కోతులు ,వీధి కుక్కలు డ్రైనేజీ లోపాలు, రోడ్ల దుస్థితి వంటి అంశాలతో పాటు వైట్ రేషన్ కార్డులు, వృద్ధాప్య పెన్షన్లు ,వితంతు పెన్షన్ల మంజూరులో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులకు మొరపెట్టుకున్నారు. స్థానికుల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన అధికారులు, వార్డు కౌన్సిలర్లు మాట్లాడుతూ సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, స్థానిక వార్డు సభ్యులు పాల్గొన్నారు.